గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్

క్రిమినల్ అప్పీల్ నెం. 62/2022

తీర్పు:-

1. 10.02.2022 తేదీన ఖమ్మంలో మహిళలపై అత్యాచారాలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెషన్ న్యాయమూర్తి మరియు VIIIవ అదనపు జిల్లా మరియు సెషన్ న్యాయమూర్తి గారు SC No.131/2019 లో ఇచ్చిన తీర్పుతో అసంతృప్తి చెంది ఈ క్రిమినల్ అప్పీల్‌ను అప్పీలుదారు, దాఖలు చేశారు. ఆ తీర్పులో, అప్పీలుదారు దోషిగా నిర్ధారించబడి, (IPC) సెక్షన్ 354-C ప్రకారం మూడు సంవత్సరాల పాటు కఠిన కారాగార శిక్షను విధించబడింది. అయితే, IPC సెక్షన్ 376(1) మరియు 506 క్రింద అప్పీలుదారును నిర్దోషిగా ప్రకటించారు.

2. ప్రాసిక్యూషన్ వాదన ఏమిటంటే, బాధితురాలు /PW.1 ఎంకూరులో వాసవి ఫ్యాన్సీ స్టోర్ నడుపుతోంది. అప్పీలుదారుడు తన ఫోటో స్టూడియోను బాధితురాలి దుకాణానికి ఎదురుగా నడుపుతున్నాడు. అతను బాధితురాలితో పరిచయం పెంచుకొని, ఆమెతో సన్నిహితంగా మారి లైంగిక సంబంధం కొనసాగించాడు. వారు అప్పీలుదారుని ఫోటో స్టూడియోలో కలుస్తుండేవారు. ఎనిమిది నెలల పాటు ఈ సంబంధం కొనసాగిన తర్వాత, కుటుంబ సభ్యుల భయంతో బాధితురాలు తన ప్రవర్తనను మార్చాలని నిర్ణయించుకొని, అప్పీలుదారుని లైంగికంగా దూరంగా ఉంచింది. తేదీ 30.07.2016న సాయంత్రం 8 గంటల సమయంలో, అప్పీలుదారుడు ఆమెను తన స్టూడియోకు రావాలని, తన లైంగిక కోరిక తీర్చాలని ఫోన్ చేసి, ఎందుకు దూరంగా ఉంటుందో అడిగాడు. ఆమె రాకపోతే, తనతో లైంగిక సంబంధం పెట్టుకున్నప్పుడు రహస్యంగా వీడియో తీసిన దాన్ని ఇతరులకు చూపిస్తానని బెదిరించాడు. ఆమె స్టూడియోకు వెళ్లిన సమయంలో, అప్పీలుదారుడు బలవంతంగా ఆమెతో లైంగిక సంబంధం పెట్టుకొని, తాను ఎప్పుడైనా పిలిస్తే రావాలని, లేకపోతే వీడియో బయటపెడతానని

బెదిరించాడు. అప్పీలుదారుడి ప్రవర్తనతో తీవ్రంగా బాధపడిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

3. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేసి, IPC సెక్షన్లు 354-C, 376 మరియు 506తో పాటు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్లు 66 మరియు 67 ప్రకారం చార్జ్ షీట్ దాఖలు చేశారు. అయితే, గౌరవనీయ సెషన్స్ జడ్జిగారు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి, నిజంగా IPC సెక్షన్ 354-Cకు సంబంధించిన నేరం మాత్రమే నిరూపితమైందని తేల్చారు. మిగతా సెక్షన్లు అయిన 376(1) మరియు 506 క్రింద మాత్రం నేరం నిరూపించబడలేదని పేర్కొంటూ అప్పీలుదారుని నిర్దోషిగా ప్రకటించారు.

4. గౌరవనీయ సెషన్స్ జడ్జి గారు, PW.1 మరియు అప్పీలుదారుని మధ్య వివాహేతర లైంగిక సంబంధం ఉన్నట్లు తేల్చారు. రికార్డు చేసిన వీడియోలు ఎలాంటి ఎలక్ట్రానిక్ మాధ్యమంలో పంపించబడలేదని పేర్కొన్నారు. అదే విధంగా, ట్రయల్ కోర్టు ఈ విషయాన్ని కూడా గుర్తించింది: ప్రారంభంలో PW.1 లైంగిక చర్యను వీడియో తీసేందుకు ఒప్పుకున్నప్పటికీ, తరువాత ఆమె అలాంటి చర్యకు ఇష్టపడక స్పష్టంగా తిరస్కరించింది. అయినప్పటికీ, అప్పీలుదారుడు వీడియో రికార్డింగ్ చేశాడు. ఆ కారణంగా, IPC సెక్షన్ 354-C క్రింద నేరం జరిగినట్లు కోర్టు తేల్చింది.

5. అప్పీలుదారు తరఫున హాజరైన గౌరవనీయ న్యాయవాది గారు ఇలా వాదించారు: ప్రాసిక్యూషన్ IPC సెక్షన్ 354-C క్రింద నేరం జరిగినదని నిరూపించడంలో విఫలమైందని పేర్కొన్నారు, ఎందుకంటే వీడియోను బాధితురాలి (PW.1) అంగీకారం లేకుండా తీసినట్లు స్పష్టమైన ఆధారాలు లేకపోయాయని వాదించారు. తన వాదనకు బలం చేకూర్చే ఉద్దేశంతో, న్యాయవాది గారు తీర్పులోని 29, 32 మరియు 33వ పేరాలలోని విషయాలను ఈ న్యాయస్థాన దృష్టికి తీసుకొచ్చారు. అలాగే, PW.1 కి వీడియో తీస్తున్న విషయమై స్పష్టంగా తెలిసి ఉండగా, ఆమె అందంగా తయారై వచ్చిన తర్వాత వీడియో తీసుకుందామని

చెప్పినట్లుగా వీడియోలో కనిపిస్తుందని వాదించారు. అదే విధంగా, సెషన్స్ న్యాయమూర్తి గారు కూడా PW.1 మరియు అప్పీలుదారు ఇద్దరూ వివాహేతర సంబంధంలో ఉన్నారని, వారిద్దరికీ జరిగే విషయాలు తెలిసే జరిగాయని, ప్రేమ పేరుతో సంబంధం కొనసాగించారని పేర్కొన్నారని తెలిపారు. PW.1 తన భర్తకు ప్రతిసారి 10 నుంచి 13 నిద్ర మాత్రలు ఇచ్చి అప్పీలుదారును కలవడానికి వెళ్లేదని కూడా తీర్పులో పేర్కొనబడిందని న్యాయవాది తెలిపారు. ఈ సందర్భాల్లో, బాధితురాలే లైంగిక సంబంధానికి మరియు వీడియో తీసేందుకు అంగీకారం తెలిపినప్పుడు, IPC సెక్షన్ 354-C ప్రకారం నేరం జరిగినదిగా చెప్పడం సాధ్యపడదని వాదించారు.

6. గౌరవనీయ సెషన్స్ న్యాయమూర్తి గారు ఇలా పేర్కొన్నారు, PW.1, తన భర్తకు నిద్ర మాత్రలు ఇవ్వడానికి అప్పీలుదారును మళ్ళీ మళ్ళీ ఆ మాత్రలు ఇవ్వమని కోరినట్లు తేలింది, తద్వారా ఆమె భర్త నిద్రలో ఉండగా అప్పీలుదారుని కలుసుకునే అవకాశం పొందాలని భావించింది. ఈ నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకుంటే, ఆమెపై బలవంతంగా లైంగిక సంబంధం పెట్టుకున్నాడన్న ఆరోపణకు అవకాశం లేదని న్యాయమూర్తి గారు స్పష్టంగా తేల్చారు.

7. గౌరవనీయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు ఈ విధంగా వాదించారు:

ట్రయల్ కోర్టు విచారణలో MO4గా గుర్తించబడిన DVDలను పరిశీలించిందని, అందులో PW.1 ఆమె అంగీకారం లేకుండానే చిత్రీకరించబడినట్లు తేలిందని పేర్కొన్నారు. ఈ కారణంగా, IPC సెక్షన్ 354-C ప్రకారం నేరం జరిగినట్లు తేలుస్తుందని ప్రాసిక్యూటర్ వాదించారు.

IPC సెక్షన్ 354-C ఈ క్రింది విధంగా ఉంది:

"354-C. Voyeurism.--ఒక ప్రైవేట్ యాక్ట్ లో నిమగ్నమై ఉన్న స్త్రీ పరిస్తితిని, , ఏ పురుషుడైనా, నేరస్థుడి ఆదేశం మేరకు మరే ఇతర వ్యక్తిగాని, సాధారణంగా ఆ స్త్రీ గమనించరాదని ఆశించే పరిస్థితులలో, అలాంటి దానిని చూసే లేదా చిత్రాన్ని సంగ్రహించి

ఆ చిత్రాన్ని వ్యాప్తి చేసే వ్యక్తికి మొదటి నేరారోపణపై ఒక సంవత్సరం కంటే తక్కువ కాకుండా మూడు సంవత్సరాల వరకు పొడిగించబడే ఏదో ఒక రకం జైలు శిక్ష విధించబడుతుంది మరియు జరిమానా విధించబడుతుంది మరియు రెండవ లేదా తదుపరి నేరారోపణపై, మూడు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా ఏడు సంవత్సరాల వరకు పొడిగించబడే ఏదోఒక రకం జైలు శిక్ష విధించబడుతుంది మరియు జరిమానా కూడా విధించబడుతుంది.

వివరణ 1.-- ఈ సెక్షన్ ప్రయోజనం కోసం, "ప్రైవేట్ యాక్ట్" అంటే, బాధితురాలు మర్మంగాలు, భంగిమలు లేదా వక్షోజాలు బహిర్గతం చేయబడినవి లేదా లోదుస్తులతో మాత్రమే కప్పబడి ఉన్నప్పుడు; లేదా బాధితురాలు శౌచాలయం ను ఉపయోగిస్తున్నప్పుడు; లేదా బాధితురాలు సాధారణంగా బహిరంగంగా చేయని లైంగిక చర్య చేస్తున్నప్పుడు, పరిస్థితులలో గోప్యతను ఆశించబడే ప్రదేశంలో నిర్వహించబడే ప్రత్యేక చర్య ను చూడడం,.

వివరణ 2.-- బాధితురాలు ఏదైనా చర్యను లేదా చిత్రాలను సంగ్రహించడానికి సమ్మతిస్తే, కానీ, వాటిని మూడవ వ్యక్తులకు వ్యాప్తి చేయడానికి సమ్మతించకపోతే మరియు అటువంటి చిత్రం లేదా చర్య వ్యాప్తి చేయబడినప్పుడు, అటువంటి వ్యాప్తి ఈ విభాగం కింద నేరంగా పరిగణించబడుతుంది."

8. IPC సెక్షన్ 354-Cని పరిశీలిస్తే, దానిలో పేర్కొన్న మూడు వర్గాల వ్యక్తులు— 'ఏ పురుషుడు', 'నేరస్థుడు', లేదా 'నేరస్థుడి చెప్పినట్టు పని చేసే ఇతర వ్యక్తి' — అనే పదజాలం, మహిళ తన అంగీకారంతో లైంగిక సంబంధం పెట్టుకున్న వ్యక్తిని సూచించదు. సెక్షన్ 354-C యొక్క పదాలు 'సాధారణంగా ఆమెను గమనించకూడదని ఆశించే' చర్యలో పాల్గొనే వ్యక్తిని మినహాయిస్తుంది. 'నేరస్థుడు' లేదా 'నేరస్థుడి ఆదేశాల మేరకు ఏ ఇతర వ్యక్తి అయినా' ఆ మహిళ సమ్మతితో వ్యవహరించే వ్యక్తి కాకూడదు.

9. సెషన్స్ జడ్జి కనుగొన్నట్లుగా బాధితురాలు PW.1కి వివాహేతర సంబంధం కలిగి ఉండటం, మరియు అప్పీలుదారుతో కొంత కాలానికి అంగీకరించింది మరియు ఆమె ఇష్టపూర్వకంగా

కలిగి ఉన్నప్పుడు చిత్రీకరణ జరిగింది. ఆ పరిస్థితులలో వాయ్యూరిజానికి అప్పీలుదారుని బాధ్యుడిగా పరిగణించలేము.

10. బాధితురాలు చిత్రాలు లేదా చర్యలను చిత్రీకరించడానికి అంగీకరిస్తే కానీ వాటిని మూడవ వ్యక్తులకు పంపించడాన్ని అంగీకరించకపోతే, అటువంటి వ్యాప్తి జరిగితే అది నేరంగా పరిగణించబడుతుంది —— ఇది సెక్షన్ 354-C లోని వివరణ 2 ప్రకారం. అయితే ప్రస్తుత కేసులో, సెషన్స్ న్యాయమూర్తి గారి పరిణామాల ప్రకారంగా కూడా, ఆ వీడియో రికార్డింగ్స్ ఎవరితోనూ పంచుకోబడలేదని తేలింది. అందువల్ల, వివరణ 2 ప్రకారం కూడా ఈ ఘటనలో ఎటువంటి నేరం ఋజువు కావడం లేదు. సెక్షన్ 354-C కింద ఉన్న నేర అంశాల్లో ఏదీ అప్పీలుదారుపై వర్తించదు. పర్యవసానంగా SC.No.131/2019 తేదీ: 10.02.2022లో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేయబడుతోంది. అప్పీలుదారు ఇప్పటికే బెయిల్‌పై ఉన్నందున, అతని బెయిల్ బాండ్లు రద్దు చేయబడతాయి.

11. క్రిమినల్ అప్పీల్ అనుమతించబడింది.

-----------------------------------

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్

తేదీః 10.10.2023